# ఇంటి పనీ,
# బైటి పనీ

‘పళ్ళ’ కోసం చెట్ల మీద వెతకాలి!
‘చేపల’ కోసం నీళ్ళల్లో!
‘దుంపల’ కోసం భూమి లోపల!
ఎక్కడేది దొరుకుతుందో అక్కడే!
‘సమానత్వం’ కోసం - శ్రమ సంబంధాల్లో!
స్త్రీలకూ స్త్రీలకూ మధ్యా,
పురుషులకూ పురుషులకూ మధ్యా,
స్త్రీలకూ పురుషులకూ మధ్యా,
ఏ ఇద్దరి మధ్యయినా,
‘సమానత్వం’ కోసం, శ్రమ సంబంధాల్లోనే!
ఇది, ‘ప్రకృతి సూత్రం’ అంత ఖచ్చితమైన
‘సామాజిక సూత్రం!

రంగనాయకమ్మ

# ఇంటి పనీ - బైటి పనీ

## రంగనాయకమ్మ

స్వీట్ హోమ్ పబ్లికేషన్స్
76, లేక్-సైడ్ కాలనీ
(దుర్గం చెరువు దగ్గిర)
జూబ్లీ హిల్స్ పోస్టు
**హైదరాబాదు - 500 033**

ఇంటి పనీ, బైటి పనీ (వ్యాసం)
పేజీలు : 92 ( డెమ్మీ సైజులో)
రచనా కాలం: 1996 అక్టోబరు
ధర : 25 రూ. లు

పుస్తకంగా,
1 వ ముద్రణ : 1996 నవంబరు
2 వ ముద్రణ : 1998 జనవరి
3 వ ముద్రణ : 2007 నవంబరు

కంపోజింగ్ & పేజ్ మేకప్:
**ఎన్.రఘురామయ్య**

ముద్రణ:
**చరితా ఇంప్రెషన్స్**
1-19-1126/బి,
ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా,
హైదరాబాదు - 500 020

**ప్రతులకు:**
**అరుణా పబ్లిషింగ్ హౌస్**
ఏలూరు రోడ్డు
**విజయవాడ - 520 002.**
(ఫోన్: 0866 - 2431181)

**రంగనాయకమ్మ అడ్రసు:**
76, లేక్-సైడ్ కాలనీ
(దుర్గం చెరువు దగ్గిర)
జూబ్లీ హిల్స్ పోస్టు
హైదరాబాదు - 500 033

# విషయ సూచిక

## ముందు మాట

పేజీ నం.

1. ఉత్పాదక శ్రమ ..................................................... 7
2. అనుత్పాదక శ్రమ .................................................. 14
3. స్వతంత్ర శ్రమ .................................................. 23
4. కుటుంబ శ్రమ .................................................. 24
5. భార్యాభర్తల శ్రమ సంబంధాల్లో,
ఏది ప్రధానం? ఏది సెకండరీ?.............. 30
6. భార్యాభర్తల అసమాన పరిస్థితులకు
బూర్జువా పరిష్కారాలు! ......... 37
7. 'గృహిణి' అంటే, గృహ బానిస,
లేదా గృహ సేవకురాలు! ......................... 41
8. ఇంటా బయటా కూడా శ్రమ చేసే స్త్రీలు ............... 44
9. ఇంటి శ్రమ విభజన మారాలంటే
బయటి శ్రమ విభజన మారాలి!..... 46
10. ఇంటి పని 'సామాజిక శ్రమ'లో
భాగమేనా, కాదా? .............. 52
11. స్త్రీలు ఏ వర్గం? .................................................. 55
12. 'పెట్టుబడిదారీ' సమాజంలో మొత్తం జనాభా.......... 61
13. ఉత్పాదక, అనుత్పాదక విభజన,
'పెట్టుబడిదారీ సమాజానికి' మాత్రమే ప్రత్యేకం ..... 62
14. 'మార్క్సిజం' మీద,
బూర్జువా స్త్రీ వాదుల నిందలు ................ 64
15. స్త్రీ పురుషుల శారీరక సంబంధాలు ....................... 73
16. మార్క్సిజం పనికిరాని చోట
ఇంకేది పనికొస్తుంది?....................... 85
17. స్త్రీ పురుషుల సమానత్వం!.................................. 88

★

# ముందు మాట

## [ మొదటి ముద్రణకు, 1996 లో రాసినది]

'ఇంటి పని'కీ, ' బైటి పని'కీ వున్న సంబంధాన్ని చెప్పాలని ఈ ప్రయత్నం. ' ఇంటి పని'కీ, ' బైటి పని'కీ సంబంధం అంటే, స్త్రీ కీ, పురుషుడి కీ వుండే శ్రమ సంబంధం.

' స్త్రీ పురుష సంబంధాలు' అన్నప్పుడు సాధారణంగా వెంటనే ' శారీరక సంబంధాల' సంగతే కనపడుతుంది. కానీ, ' స్త్రీ పురుష సంబంధాలు' అంటే, శారీరక సంబంధాలే కాదు, ' శ్రమ సంబంధాలు' కూడా! శారీరక సంబంధాలు - ప్రకృతి సహజ కోణం అయితే, శ్రమ సంబంధాలు - సామాజిక కోణం. ' ప్రకృతి' కోణానికి సంబంధించిన అంశాలు కూడా సామాజిక సంబంధాల స్వభావాన్ని బట్టి ప్రభావితమై వుండేవే.

సమాజంలో ఆడా, మగా, చిన్నా పెద్దా, పిల్లా జెల్లా అందరూ, ప్రతి ఒక్కరూ, శ్రమ సంబంధాల్లో ఎక్కడో అక్కడ, ఏదో ఒక పాత్రలో వుండి తీరవలసిందే.

స్త్రీ పురుష సంబంధాల్నీ, వారి మధ్య రెండు కోణాల లోనూ పుట్టుకొచ్చే సమస్యల్నీ అర్థం చేసుకోవాలంటే, ' శ్రమ సంబంధాల్ని' అర్థం చేసుకోవడం అత్యవసరం.

ఈ వ్యాసంలో ప్రస్తావించిన శ్రమా, విలువా, ఉపయోగపు విలువా, డబ్బూ, శ్రమ సంబంధాలూ - వంటి విషయాల్ని చాలా వివరంగా అర్థం చేసుకోవాలంటే, అది మార్క్స్ ' కాపిటల్' ద్వారానే సాధ్యం. ఈ వ్యాసానికి ఆధారం ' కాపిటలే.' కానీ, అందులో వున్నన్ని వివరాలు ఈ వ్యాసంలో వుండవు. ఈ వ్యాసానికి వున్న పరిమితి తోనే దీన్ని అర్థం చేసుకోవాలి.

ఈ వ్యాసం కన్నా చాలా సంవత్సరాల ముందు, 1975 లో, ' ఇంటి చాకిరీ ఏ రకం దోపిడీ? అది ఎలా అంతమౌతుంది?'' అనే పేరుతో, ' ఇంటి పని' సమస్య గురించే ఒక వ్యాసం రాశాను. కానీ, అది కామన్ సెన్స్ స్థాయిలో తప్ప, ' శ్రమ సంబంధాల గురించి' స్పష్టతతో లేదు. ఎందుకంటే, అప్పటికి నాకు ' కాపిటల్' గురించి ఏ మాత్రమూ తెలీదు. అంటే, ' కాపిటల్'ని చదివి, అందులో చర్చించిన ' శ్రమ సంబంధాల్నీ, శ్రమ విభజన' నీ అర్థం చేసుకుంటే తప్ప, ఏ సమస్యకీ సరైన పరిష్కారం పట్టుకోలేమన్నమాట! ఈ సంగతి నాకు అనేక సార్లు స్పష్టం అయింది.

**రంగనాయకమ్మ**
17-11-1996

# ఇంటి పనీ - బైటి పనీ

సమాజం లో ఉన్న ఆడా మగా, పిల్లా జెల్లా, చిన్నా పెద్దా, అందర్నీ కలిపితే, అది - సమాజంలో ఉన్న ' మొత్తం జనాభా.' ఆ జనాభాలో, ఎవరు ఎక్కడ ఏ పని చేసినా, ఎక్కడ ఎవరు ' ఇక్కడ పుల్ల తీసి అక్కడ పెట్టినా,' ఆ పనులన్నిటినీ కలిపితే, ఆ మొత్తాన్ని 4 రకాలుగా విభజించవచ్చు.

1. ఉత్పాదక శ్రమలు
2. అనుత్పాదక శ్రమలు
3. స్వతంత్ర శ్రమలు
4. కుటుంబ శ్రమలు

' పని' అనేది ఎక్కడ జరిగినా, అది, ఈ 4 రకాల్లో ఏదో ఒక రకం కిందకి వస్తుంది. కొన్ని చోట్ల జరిగే పనులు, ఈ రకాల్లో దేనికీ చెందనట్టు కనపడతాయి. ఉదాహరణ: గుళ్ళూ గోపురాలూ, సన్యాసి మఠాలూ - వంటి మత స్థలాల్లో జరిగే పనులు, ఏ కోవకీ చెందనట్టు కనపడతాయి. కానీ ఆ పనులన్నీ కూడా ఈ రకాలలో ' ఉప విభజనల' కిందకి వస్తాయి.

ఇక్కడ, ' పని' కిందకి రాని చేష్టల్ని మొదట చెప్పుకోవాలి. మాట్లాడడం, అన్నం తినడం, నిద్రపోవడం, కూర్చోవడం, నించోవడం, గర్భం ధరించి బిడ్డల్ని కనడం - ఇటువంటి చర్యలు, ' పనుల' కిందకి రావు. ఇలాంటివి, ప్రకృతి సహజ శారీరక ధర్మాలు. అయితే, ' భాష' లోని ' వ్యాకరణ' సూత్రాల ప్రకారం చూస్తే, వీటిని కూడా ' పనులు' గానే ( క్రియలు గా) చెప్పుకుంటాం. కానీ, ఇవి ' పనులు' కావు. ఇక్కడ చూడవలసింది, శారీరక ధర్మాల సంగతి కాదు.

శారీరక ధర్మాలు, జంతు జాలాలకు కూడా వుంటాయి. **మనుషులకు మాత్రమే ప్రత్యేకంగా వుండే లక్షణం - శ్రమ చెయ్యడం.** కాబట్టి, శారీరక ధర్మాలకూ, శ్రమ చెయ్యడానికీ వుండే తేడాని, మొదట సరిగా అర్థం చేసుకోవాలి. ఇక్కడ చూడవలసిందంతా, శ్రమ చెయ్యడం ( పని చెయ్యడం) గురించే.

ప్రస్తుతం మనకు కావలసిన విషయం, ‘ ఇంటి పని ఏ కోవకు చెందుతుంది?’ అనేది. దీనికి జవాబు మొదట క్లుప్తంగా చెప్పు కుంటే, ఇది ‘ కుటుంబ శ్రమ’గా వస్తుంది. అంటే, ఇంటి పని, ఉత్పాదక శ్రమా కాదు, అనుత్పాదక శ్రమా కాదు, స్వతంత్ర శ్రమా కాదు - అన్నమాట! ఇది, ‘ ఇంటి పని’ ( ‘ కుటుంబ శ్రమ’) అనే రకం తప్ప ఇంకే రకమూ కాదు. దీన్ని అర్థం చేసుకోవాలంటే, మొదట వున్న 3 రకాల శ్రమల్నీ అర్థం చేసుకుంటూ వెళ్ళాలి.

ఈ వివరాలు చూసే ముందు ఒక షరతు. మనం చూడబోయే సమాజాన్ని, ‘ పెట్టుబడిదారీ సమాజం’ అనుకోవాలి. అంటే, అది ‘ బానిస సమాజం’ గానీ, ‘ భూస్వామ్య సమాజం’ గానీ, ‘ సోషలిస్టు సమాజం’ గానీ కాదని అర్థం. ఎందుకంటే, శ్రమలలో ‘ ఉత్పాదక - అనుత్పాదక’ విభజన, కేవలం పెట్టుబడిదారీ సమాజానికి మాత్రమే వర్తిస్తుంది. అది ఇతర సమాజాలకు వర్తించదు. - ఆ ఇతర సమా జాలన్నీ ఒకే రకం కాక పోయినప్పటికీ. పెట్టుబడిదారీ సమాజాన్ని అర్థం చేసుకుంటేనే ఇతర సమాజాలు అర్థమవుతాయి.

పెట్టుబడిదారీ సమాజం అంటే ఉత్పత్తి సంబంధాలలో ‘ పెట్టు బడిదారీ విధానం’ గల సమాజం. పెట్టుబడిదారీ విధానంలో, ‘ పెట్టుబడీ, వేతన శ్రమా, అదనపు విలువా’ - అనే అంశాల ద్వారా ‘ శ్రమ దోపిడీ’ జరిగే శ్రమ సంబంధాలను స్పష్టంగా చూడగలం. ఈ అంశాలన్నీ వెనకటి దోపిడీ సమాజాల్లో కూడా వున్నప్పటికీ, అక్కడ ఇవి, డబ్బు కొలతలకు అందని వేరే రూపాలతో వుంటాయి. అందు చేత, పెట్టుబడిదారీ విధానంలో కనబడే వివరాలేవీ వెనకటి సమా జాల్లో కనపడవు. కాబట్టి ‘ శ్రమ సంబంధాల’ వివరాలు మొదట పెట్టుబడిదారీ విధానం ద్వారా అర్థం చేసుకుని, తర్వాత, ఆ విష యాలు ఇతర సమాజాలలో ఎలా వుండగలవో కూడా అర్థం చేసు కోవాలి.

ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ తర తమ భేదాలతో ‘ పెట్టుబడిదారీ విధానం’ లోనే వున్నాయి. ఇప్పుడు, వెనకటి బానిస సమాజాలూ, వెనకటి భూస్వామ్య సమాజాలూ, అవే రూపాలతో ఎక్కడా లేవు.

మొదట చెప్పుకున్న ప్రకారం, పెట్టుబడిదారీ విధానంలో శ్రమలు, ఇప్పుడు చూడబోయే రకాలుగా వుంటాయి.

# 1. ఉత్పాదక శ్రమ

ఒక పెట్టుబడిదారుడు, ఒక ' భోజన శాల' ని నడుపుతున్నాడనుకుందాం. అక్కడ, ' భోజన పదార్థాల్ని' తయారు చేసి అమ్ముతారు. అంటే, అక్కడ ఆ భోజన పదార్థాలన్నీ - ' సరుకులు.' వాటి కోసం కావలసిన బియ్యమూ, కూరగాయలూ, ఉప్పులూ పప్పులూ, వంట పదార్థాల లోకి చేరే నీళ్ళూ - వంటివన్నీ ముడి పదార్థాలు. వంట గిన్నెలూ, పొయ్యీ వంటివి - శ్రమ పదార్థాలు. కట్టెలూ, గ్యాసూ, కిరసనాయిలూ - వంటివి ఆగ్జిలరీ ( సహాయక) పరికరాలు. ఇవి అన్నీ ఉంటేనే, ' శ్రమ' జరుగుతుంది. ఉత్పత్తి తయారవుతుంది. కాబట్టి, ఇవి అన్నీ కలిసి, శ్రమ సాధనాలు. లేదా, ఉత్పత్తి సాధనాలు. ఉత్పత్తి సాధనాల, ఖర్చులన్నీ పెట్టుబడిదారుడు పెట్టేవి. వీటికి గుర్తు - C.

' పని' చేసే వారు - కార్మికులు. వీరిలో స్త్రీలూ పురుషులూ, చిన్నా పెద్దా, అందరూ వుంటారు. వీరు ' జీతం' పద్ధతి మీద పని చేస్తారు. జీతానికి మరో పేరు ' శ్రమ శక్తి విలువ.' దీనికి గుర్తు - V.

కొంత భోజన పదార్థాన్ని ' ఒక సరుకు' గా తీసుకుందాం. దాని కోసం, అవసరమయ్యే ఉత్పత్తి సాధనాల ఖర్చూ, జీతాల ఖర్చూ కలిసి, అంటే C + V లు కలిసి - ' పెట్టుబడి.' పెట్టుబడి పెట్టే వాడు, పెట్టుబడిదారుడు. సరుకు కోసం పెట్టుబడిదారుడు ఖర్చు పెట్టేది - ' పెట్టుబడి'ని మాత్రమే. కానీ, సరుకు కోసం నిజంగా ఖర్చు అయ్యేది, పెట్టుబడి మాత్రమే కాదు. కార్మికుల నించి ఇంకా కొంత ఎక్కువ శ్రమ కూడా, ' అదనపు శ్రమ' కూడా, ఖర్చవుతుంది. ' అదనపు శ్రమ' కు గుర్తు - S. అంటే, సరుకు, C + V + S అనే 3 రకాల ఖర్చులతో తయారవుతుంది. ఆ మొత్తమే, సరుకు ' విలువ.' ఈ ఉదాహరణలో, సరుకు విలువని, 80c + 20v + 20s = 120 అనుకుందాం. ఇందులో, 80c + 20v లు కలిసి ' పెట్టుబడి' అవు

తుంది. అది 100. కానీ, సరుకు విలువ 100 మాత్రమే కాదు. పెట్టుబడిదారుడు ఎంత పెట్టుబడి పెట్టాడో అది మాత్రమే సరుకు విలువ అయితే, ఆ సరుకుని అమ్మినప్పుడు పెట్టుబడిదారుడికి, ఆ సరుకు ద్వారా, పెట్టుబడి మాత్రమే వెనక్కి వస్తుంది గానీ, లాభం రావడం సాధ్యం కాదు. కాబట్టి, సరుకు విలువ, పెట్టుబడి కన్నా ఎక్కువగా వుండి తీరాలి, తీరుతుంది. ఈ ఉదాహరణలో, సరుకు విలువ 120. ఈ సరుకుని అమ్మితే పెట్టుబడిదారుడికి 120 డబ్బు వస్తుంది. అందులో నించి 100 పెట్టుబడిని వెనక్కి తీసుకుంటే, ఇంకా 20 మిగులుతుంది. అది కార్మికుల అదనపు శ్రమ ద్వారా వచ్చే ‘ అదనపు విలువ.’

ఈ విషయాన్ని కార్మికుల వేపు నుంచి చూస్తే, కార్మికులు, ఈ సరుకు కోసం, 20v + 20s = 40 విలువ గల శ్రమ చేశారని అర్థం. అంటే, వారి శ్రమ విలువ 40. కానీ అందులో నించి వారికి జీతంగా 20 మాత్రమే అందింది. ఇంకో 20 అందలేదు.

‘ జీతం’ అనేది, ‘ శ్రమ విలువ’ కాదు; ‘ శ్రమ శక్తి విలువ.’ ( అంటే, శ్రమ చేసే శక్తి ఏర్పడడానికి అవసరమైన కనీస పోషణ వస్తువుల విలువ.) కార్మికులు, పెట్టుబడిదారుడికి, ‘ శ్రమ విలువ’ని ఇచ్చి, ‘ శ్రమ శక్తి విలువ’ ని తీసుకుంటారు.

ఈ ఉదాహరణలో, మొత్తం కార్మికులు, 10 మంది అనుకుందాం. వారందరూ ఒకే రకం శ్రమ చేస్తారనుకుందాం. ఒక్క కార్మికుడి సంగతే విడిగా చూడాలంటే, 10 మంది కార్మికులూ కలిసి చేసిన శ్రమ విలువ 40 కాబట్టి, ఒక్క కార్మికుడి శ్రమ విలువ 4. ఈ 4 విలువలో కొంత భాగం జీతం గానూ, కొంత భాగం జీతం కన్నా అదనంగా వుండే భాగం గానూ అవుతాయి. జీతం 2. అది గాక ఇంకా అదనంగా వున్నది 2. అంటే, ప్రతి కార్మికుడి శ్రమా, 2 భాగాలుగా అవుతుంది. రెండో భాగం పెట్టుబడిదారుడి కోసమే. ఆ రెండో భాగం కూడా కార్మికులకే అందితే, వారి శ్రమ విలువ అంతా వారికే అందినట్టు అవుతుంది. కానీ, అది జరగదు.

End of Preview.

Rest of the book can be read @

http://kinige.com/kbook.php?id=1013

* * *

Read other books of Ranganayakamma @

http://kinige.com/kbrowse.php?via=author&id=181